# అడల్ట్స్ ఓన్లీ కథ



# ఆక్రోశం

అప్పుడు నాకు పట్టుమని పదేళ్ళు కూడా లేవు.

''లడ్డూలా, ముద్దుగా, బొద్దుగా బాగున్నావ్ వస్తావా?'' అని మా పక్కింటి నూనుగు మీసాల నూత్న యువ్వనుడొకడు అడిగితే ''వస్తావా'' అన్న ఆ మాటకు అర్థం తెలియక ''ఎక్కడికి?'' అని అడిగాను అమాయకంగా.

''ఎవరూ లేని చోటికి. ఆ తడిక చాటుకు!'' అని అతడంటే ''ఎందుకు?'' అని అడిగాను.


''ఎందుకేమిటి? నిన్ను ముట్టుకోవడానికి. గట్టిగా పట్టుకుని ముద్దుపెట్టుకోవడానికి'' అన్నాడు పోకిరిగా నవ్వుతూ.

అప్పుడర్థమైంది అతని ఉద్దేశం నాకు. అంతే! భయమేసి ఒక్క పరుగున ఇంట్లోకి పరిగెత్తాను.

వెళుతూ..వెళుతూ ''మా అమ్మతో చెబుతానుండు'' అంటూ చూపుడువేలితో బెదిరించాను కూడా.

ఆ సంఘటన జరిగినప్పుడు నాకింకా పదేళ్ళే అని చెప్పాను కదా! అప్పటికింకా పైటలు కూడా వేసుకోవడం లేదు నేను. పదమూడో ఏట ఇలా పైట వేసుకున్నానో లేదో అలా పెద్దమనిషినై పోయి చాప ఎక్కేసాను. సమర్తస్నానం చేసి బడికెళ్ళడానికని అలా బజారులో కాలు పెట్టానో లేదో అందరి కళ్ళూ నా మీదే. అందరి చూపులూ నా ఎదురు రొమ్ముల మీద, నా సన్నటి నడుం మీద, నునుపుతేలుతున్న నా బుగ్గలమీదనే. గుచ్చి గుచ్చి చూసేవి ఆ చూపులు.

ఆకలిగా చూసేవి. అదను చూసి వేటాడాలన్నట్లు ఆత్రంగా చూసేవి. ఆ చూపులు అసహ్యంగా, ఆ చేష్టలు వికారంగా ఉండేవి. నాకు చాలా ఇబ్బందికరంగా ఉండేది.



అడుగుతీసి అడుగెయ్యాలంటే భయమేసేది.

ఓరోజు మా మేనమామ కొడుకు ఒకడు చుట్టమై మా ఇంటికొచ్చాడు.

''నువ్వు నా మరదలివి. నేను నీ బావను'' అంటూ వెకిలి సరసాలు ఆడడం, ఏదో నెపంతో నన్ను ముట్టుకునే ప్రయత్నం చేయడం మొదలుపెట్టాడు. తప్పించుకుని తిరగలేక చచ్చాను.

ఓరోజు అర్ధరాత్రి నా కాలుమీద ఏదో పాకినట్లు అయితే ఉలిక్కిపడి లేచి కూర్చున్నాను. ఎదురుగా నల్లటి ముఖంలోంచి తెల్లటి పళ్ళు బైటపెట్టి ఇకిలిస్తూ ఆ ఎడ్డెగొడ్డు. పాదాల వరకూ ఉండే నా లంగాను తన మునివేళ్ళతో పిక్కలవ

డా. కొఠారి వాణీ చలపతిరావు

రకూ పైకి లేపాడు.

హడలిపోయాను భయంతో నేను.

''భయపడకు నేనే'' అంటున్న అతన్ని ఒక్క తోపుతో వెనక్కు తోసేసి అమ్మ మంచం దగ్గరకి పరుగుతీశాను.

''ఏంటే దడుసుకున్నావా. పీడకల వచ్చిందా?'' అంటున్న అమ్మ పక్కలో దూరేసి అప్పటికి రక్షణ పొందాను.

వాడు మా ఇంట్లో ఉన్న ఆ నాలుగురోజులూ తోడేలులా నన్ను వెంటాడాడు. నేను మేకపిల్లలా వణికిపోతూనే తప్పించుకుని తిరిగాను. అమ్మ కొంగు క్షణం కూడా వదిలిపెట్టలేదు.

''ఏమయిందే. ఎందుకలా భయపడుతున్నావ్?'' అని అమ్మ అడిగినా విషయం చెప్పడానికి నేను బిడియపడ్డాను. సిగ్గుతో చితికిపోయాను.

నా యవ్వనం నాకో వరంలా కాక శాపంలా పట్టి పీడించడం.. రానురాను నాకు చికాకు కలిగించడం మొదలుపెట్టింది. ఒక మనిషి, ఒక చోటు అయితే భరించవచ్చు). అంగుళానికి ఒక చోట చూపులవుళ్ళు), అడుగుకొక చోట పోకిరీ వేషాలు అయితే ఎలా భరించడం?

బస్సు ఎక్కితే మా నాన్న వయసు మగవాడు సైతం నా భుజాలు రాసుకుంటూ పక్కనించి వెళ్ళడమే.

షాపింగ్‌కెళ్దామని ఆటో ఎక్కితే ఆటో అతను సైతం పళ్లికిలిస్తూ అదోలా చూడడమే.

'ఛ..ఛ.. ఇదేం మగవాళ్ళు. ఇదేం కక్కుర్తి వ్యవహారం' అనుకోని రోజులేదు. ఆ కక్కుర్తికి వరసా, వాయి, వయసు వంటి భేదభావాలు కూడా ఉండవని మా అక్కమొగుడు నా వంక చూసిన తినేసే చూపులు, తాతగారి వరస అయ్యే మా దూరపుబంధువొకాయన 'పిల్లా... పిల్లా' అంటూ నా వెంటబడడం వంటి అనుభవాలు నాకు చెప్పకనే చెప్పాయి.

వీటన్నింటితో నా మనసు మొద్దుబారిపోయింది.

ఇంతమంది మగవాళ్ళు తమ ప్రవర్తనతో నా లేత హృదయాన్ని గాయపరచిన తీరు నా మనసును ఓ శిలలా మార్చేసింది. దాంతో వయసులో ఉన్న ఆడపిల్ల అనుభవించే అనుభూతులకు, భావాలకు నేను దూరమయ్యాను. నేను చాలా కోల్పోయాను.

అందమైన ఊహలకు, భవిష్యత్తును గురించిన సుందర స్వప్నాలకు మల్లెలాంటి నవ్వుకు, మురిపించే చిరుసిగ్గులకు అన్నిటికీ దూరమయ్యాను.

'భయం... భయం.. మగవాడంటే భయం! జుగుప్స... జుగుప్స... సెక్స్ అంటే జుగుప్స' ఇవే ప్రస్తుతం నా మనసులో ఉన్నవి.

★ ★ ★

ఇరవై ఏళ్ల వయసు వచ్చీరాగానే అమ్మానాన్న నాకు సంబంధాలు చూడడం మొదలుపెట్టారు. కులగోత్రాలు, సంప్రదాయాలు, ఆచారాలు, కట్నకానుకలు, జాతకాలు, లగ్ననిశ్చయాలు... వీటన్నింటితో షరా మామూలే అన్నట్టు అందరి ఆడపిల్లల్లాగే నా పెళ్లీ జరిగిపోయింది.

మెళ్ళో మంగళసూత్రం పడగానే తిరిగి నా మనసును నేను కూడగట్టుకునే ప్రయత్నం చేశాను. యథాలాపంగా అత్యంత సహజసిద్ధంగా నా హృదయంలో చోటుచేసుకోవాల్సిన మధుర భావాలను, అందమైన కోరికలను బలవంతంగా పట్టి నా మదిలో పెట్టవలసి వచ్చింది.

'ఎందుకంటే నావాడు అయినవాడు జీవితాంతం నాకు తోడుగా, నీడగా నిలుస్తాడని నా జీవితంలోకి నడిచి వచ్చిన వాడు అవతల నాకోసం ఎదురుచూస్తూ ఉన్నాడు. మనసా, వాచా, కర్మణా నన్ను నేను అతనికి సమర్పించుకోవాల్సి ఉంది. అందుకని నా కోర్కెలను, ఆశలను నేను పునఃనిర్మించుకోవలసిన అవసరం ఉంది. నిరాశకు, నిస్పృహకు, పురుషునిలోని లోపాలను ఎంచడానికి అక్కడ స్థానం ఉండకూడదు. ప్రేమలో, సంసారజీవితంలో అతని స్పందనకు నేను ప్రతిస్పందనను అందించకపోతే అది సారం లేని సంసారం అవుతుంది. అతనికి సంతృప్తిని, సంతోషాన్ని అందించడంలో నేను విఫలమైనట్టు అవుతుంది' అన్న ఆలోచన రాగానే అప్పుడే కొత్తగా యవ్వనవతినయినట్లు కోటి కోర్కెలను మొగుడిమీద కొండంత ఇష్టాన్ని నాలో సంతరించుకుని శోభనం గదిలో అడుగుపెట్టాను.

ప్రేమను చిలకరించే అతని చూపు కోసం-



## కనువిందు

**తా**రల డ్రెస్‌లు కుర్రకారు గుండెల్ని పిండేస్తాయి. అందంతో అలరించే సీన్స్ కోసం యువతరం థియేటర్ల చుట్టూ తెగ తిరుగుతుంది. ఇప్పుడు మల్లికా షెరావత్ జనాన్ని అలరించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నట్టుంది. డేవిడ్ ధావన్ కొత్త చిత్రంలో ఆమె సెక్సీ లేడీగా నటిస్తోంది. సంజయ్‌దత్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం ఆమె ఇమేజ్‌కి తగ్గట్టుగానే ఉంటుందంటున్నాడు దర్శకుడు. ఈమె పోషిస్తున్న పాత్ర ఏమిటో ఇంకా నిర్ధారణ కాలేదు. అందాల విందు కోసం మీరు రెడీయేనా?

ఆప్యాయత నిండిన అతని తొలిస్పర్శ కోసం-

నీకు నేనున్నాను. నా గుండెలో ఒదిగిపో అని కొండంత అండనందించే కౌగిలి కోసం ఆశగా ఎదురుచూస్తూ ఉన్నాను. కొత్త అనుభూతుల కోసం ఇంతకుముందు పరిచయం లేని సరికొత్త అనుభవం కోసం నా మనసు అర్రులు చాస్తూ ఉంది.

అలాంటి టైంలో నా భర్త నా దగ్గరికి వచ్చి ''నువ్వు బాగుంటావ్. చాలా రొమాంటిక్‌గా, సెక్సీగా. ఎప్పుడు ఫస్ట్‌నైట్ వస్తుందా, ఎప్పుడు నిన్ను అనుభవించాలా అని నా మనసు తెగ ఆరాటపడిపోతోంది. రా! ఇలా కూర్చో. నీ వంటిమీద ఒక్క నూలుపోగు కూడా ఉండడానికి వీల్లేదు. తీసేయ్... అన్నీ విప్పేయ్'' అన్నాడు.

ఆ మాటలు ఆశనిపాతంలా తగిలి, చటుక్కున తలెత్తి చూశాను. నా సిగ్గు భయపడి ఎటో పారిపోయింది నాకు సైతం చెప్పకుండా. అప్పుడు చూశాను అతన్ని స్పష్టంగా.

కోర్కెతో ఎర్రబడ్డ కళ్ళు

పంజా విసరడానికి సిద్ధంగా ఉన్న పులిలా ముందుకు చాచిన అతని బలిష్టమయిన చెయ్యి.

మరో చేతిలో విస్కీగ్లాసు.

హతాశురాలినయ్యాను. అది కనిపెట్టి ''మొదటి రాత్రే చేతిలో ఈ మందు గ్లాసేమిటి? అని ఆశ్చర్యపోతున్నావా 'మదిర-మగువ' అన్నారు. కిక్ ఎక్కితే మనిద్దరి కలయిక చాలా పసందుగా, రసపట్టుగా ఉంటుంది. దానికి ఇది మంచి కాంబినేషన్'' అంటూ అసహ్యంగా కన్నుకొట్టాడు. దాంతో నా మనసులో అంతవరకూ నిండుగా ఉన్న కోర్కెలు, ఆశలు అన్నీ ఒక్కొక్కటే జారి కిందపడిపోయి మనసు ఖాళీ అవడం మొదలుపెట్టింది.

భరించలేని భంగపాటుతో కుప్పకూలిపోయాను.

'ఇక్కడా ఇదే తంతా? ఈ మగవాడు ఎక్కడ ఉన్నా, ఏ స్థానంలో ఉన్నా మాట్లేడేదీ, వాంఛించేదీ కేవలం శరీరాన్నేనా?' మళ్లీ నిరాశ నాలో.

మా ఆయన అవన్నీ పట్టించుకునే స్థితిలో లేడు. కుప్పకూలిన నా దేహాన్ని తనకు అనుకూలంగా మరల్చుకుని మనసులేని తనువునే ఇష్టారాజ్యంగా అనుభవించేశాడు. తన ధోరణే తనది తప్ప ప్రతిస్పందనల ప్రస్తావనే అక్కడ లేదు. యంత్రంగా మారిపోవడమే తప్ప, తప్పని సంసారం ఇది అన్న భావన తప్ప నా మనసు ఎలాంటి అనుభూతులకూ లోనుకాలేపోయింది.

అప్పుడెప్పుడో యవ్వన తొలిదశలో ఎవరో పోకిరీ వెధవ నన్ను ''వస్తావా?'' అని అడిగినదానికి అప్పుడు తెలియని అర్థం ఇప్పుడు తెలిసినట్టయింది అంతే!

వాడి మాటల్లోని కోరికకు ఈయన చేతల్లోని కక్కుర్తికీ నాకు అట్టే తేడా కనిపించలేదు.

రొటీన్‌గా మారిపోయింది జీవితం.

చీకటి పడగానే బెడ్‌రూంలోకి వెళ్లడం అతని కోరిక తీర్చడం. ఫలితంగా పిల్లల తల్లిని కావడం, వాళ్ల ఆలనాపాలనా, మళ్లీ ఆయన పిలిచినప్పుడు ఆయన పక్కన చేరడం మెకానికల్ అయిపోయింది జీవితం.

అలాగే గడిచినా 'ఇంతే ఈ జీవితం..' అని నిరాశ మాత్రమే పడేదాన్ని. అంతటితో ఆగితే అది జీవితమెందుకు అవుతుంది. పురుషుని సంపూర్ణ స్వరూపం ఆ మాత్రానికే ఎలా అవగతం అవుతుంది. అందుకే విశ్వరూప ప్రదర్శనలో భాగంగా అది మరి కాస్త ముందుకు సాగింది.

★ ★ ★

ఓ రోజు నా ఫ్రెండ్ సారిక నాకోసం మా ఇంటికి వచ్చింది. వస్తూనే ''మాధురీ! ఎలా ఉన్నావే?'' అంటూ నన్ను చుట్టేసింది. ''అప్పుడే నీకు ఇద్దరు పిల్లలా?'' అంటూ వాళ్లని దగ్గరికి పిలిచి ముద్దు చేసింది.

సారిక నాకన్నా అందంగా ఉంటుంది. అందరితో కలివిడిగా ఉంటూ చూడగానే 'చాలా యాక్టివ్' అనిపిస్తుంది.

ముప్పయి సంవత్సరాలకు దగ్గరపడుతున్నా ఇంకా పెళ్ళిచేసుకోకపోవడంతో సన్నగా, నాజూగ్గా చెక్కుచెదరని వంపుసొంపులతో ఇంకా అలాగే ఉంది. కాన్పుల మూలాన నేను కాస్త లావయ్యాను. నా అవయవ సౌష్ఠవంలో కొంత మార్పు వచ్చింది.

మా ఇంట్లో రెండు రోజులుంది సారిక.

ఆ రెండు రోజులూ మా వారి కళ్ళు సారిక మీదనే.

''మీ ఆయనేంటే అలా తినేసేలా చూస్తాడు'' అని నిర్మొహమాటంగా అనుకూడా అంది తను.


మా పెళ్ళయిన ఆరు నెలలకే మావారి చూపులు నేను గమనించాను. అయినా మగబుద్ధి అని మనసులోనే చిరాకుపడడం తప్ప ఏమీ చెయ్యలేకపోయాను. ఆ తరువాత మరొక్క అడుగుముందుకేసి మావారు పరాయి ఆడవాళ్ళ అందాలను పొగడడం మొదలుపెట్టారు.

టీవీ చూస్తూ యాంకర్ల గురించి, సినిమా నటీమణుల గురించి కూడా ఆయన ఇష్టం వచ్చినట్లు కామెంట్ చేసేవారు.

''ఆ అమ్మాయి చూడు ఎంత

## హేపీ ఈషా

**సినిమా ఛాన్సులు ఎలా ఉన్నా కొంతమంది తారలు చాలా హేపీగా ఉంటారు. అందాలభామ ఈషాడియోల్ ఇప్పుడు సంతోషంగా ఉంది. మంచి ఆహారం, నిద్ర, ఎలాంటి నెగిటివ్ థింక్స్ లేకపోతే ఇలాగే ఉంటారేమో ఎవరైనా. ఇప్పుడామె మల్టీస్టారర్ చిత్రాల్లో నటించడానికి కూడా వెనుకాడడం లేదు. 'ఈ చిత్రాల్లో నటిస్తే తప్పేముంది? మన ఇమేజ్‌కి తగ్గ పాత్ర లభిస్తే ఎంతమంది హీరోయిన్లు ఉన్నా ఫర్వాలేదు' అంటోంది. ఆఫర్లు తగ్గేటప్పటికి తారలకి ఇలాంటి ఆలోచనలు వస్తుంటాయేమో!**



నాజూగ్గా ఉందో. అలా స్లిమ్‌గా ఉండే ఆడవాళ్లంటే నాకు ఇష్టం''

''ఆ అమ్మాయి బుగ్గలు యాపిల్ పండ్లలా ముద్దొస్తున్నాయి. నీ కన్నాముందు ఈ అమ్మాయి కనిపించి ఉంటే నా పెళ్లి ఆమెతోనే జరిగేది'' అంటూ బాహాటంగా నాతోనే తన మనసులోని కోర్కెలను చెప్పేవారు.

బాధపడుతుందని నేను సారికకు చెప్పలేదు గానీ తన గురించీ ఓ మాట అన్నారు.

''నువ్వూ, నీ ఫ్రెండ్ సారికా ఒకే వయసు వాళ్ళు కదూ. మరి తనేంటి అలా ఉంది నువ్వు ఇలా ఉన్నావు?'' అని అడిగారు.

నాకు వళ్ళు మండి ''తనకింకా పెళ్లికాలేదు'' అన్నాను.

''ఓహో! అలా అయితే ఆడవాళ్ళ అందచందాలు పెళ్లి కానంతవరకే అన్నమాట. పెళ్లయిన ఆడది ఇల్లాలిగా తప్ప కాపురానికి అంతగా పనికిరాదన్నమాట. అలా అయితే నీ ఫ్రెండ్ సారికకు నేను లైన్ వేసుకోనా?'' అన్నారు.

పళ్ళు రాలేలా చెంపమీద ఒక్కటెయ్యాలన్నంత పిచ్చికోపం వచ్చింది నాకు.

అయినా అంతటి కోపాన్ని అతి కష్టం మీద నిగ్రహించుకున్నాను. అందుకే ఆ మర్నాడు సారిక వెళ్లిపోతానంటే నేను వద్దనలేదు. వద్దననిది దానిమీద అసూయతో కాదు మావారి చూపుల తూపుల బారినుంచి దాన్ని రక్షించడానికి. ఈరోజు సారిక వెళ్లిపోతే రేపు మరో మేనక దొరుకుతుంది మావారికి. దృష్టిదోషం ఉండనే ఉండకూడదు గానీ ఉన్నవాడికి ఈ దేశంలో అందమైన ఆడవాళ్లకు కొరతా?

వెళుతూ...వెళుతూ సారిక తమాషాకు అంటున్నట్లుగా ''వస్తాను మీవారు జాగ్రత్త'' అంది.

అందులోని వ్యంగ్యం నాకు అర్థమయింది ''వస్తానండీ!'' అంటూ మావారికి చెబుతుంటే ''ఉండండి. బస్టాండ్‌లో నేను డ్రాప్ చేస్తాను'' అంటూ స్కూటర్ కీ చేతిలోకి తీసుకున్నారు మావారు అత్యుత్సాహంతో.

''వద్దండీ. నేను ఆటోలోనే వెళతాను'' అంటూ అతి ఖచ్చితంగా చెప్పడంతో ఇంక మరేం మాట్లాడలేకపోయారు.

మా పిల్లలిద్దరకీ టాటా చెప్పి ''వీళ్లని తీసుకుని మా ఊరు ఎప్పుడొస్తావే?'' అని అడిగింది సారిక.

'నువ్వు పెళ్లిచేసుకుని ఓ ఇంటిదానివైతే అప్పుడు' అనబోయి ఆ మాటలు నాకే నచ్చక వాటిని గొంతులోనే అణచిపెట్టేశాను.

''చూద్దాం'' అని మాత్రమే అన్నాను.

★ ★ ★

మా అమ్మాయి దీక్ష రెండో క్లాసు చదువుతోంది.

దానికి ఎక్కడలేని సందేహాలూ వస్తుంటాయి. అవన్నీ తెచ్చి నా ముందు పెట్టి సమాధానాలు అడిగి తెలుసుకుంటూ ఉంటుంది. ఓ రోజు స్కూల్ నించి వస్తూనే పుస్తకాల బ్యాగ్ అక్కడ పడేసి ''మమ్మీ..మా క్లాస్‌మేట్ నితిన్ ఈరోజు నాకు ఐ లవ్ యూ అని చెప్పాడు. అంటే అర్థం ఏంటి?'' అని అడిగింది.

ఉలిక్కిపడ్డాను నేను.

నా చిన్నతనంలో మా పక్కింటి ఓ పిల్లాడు ''వస్తావా?'' అని నన్ను అడిగిననాటి అనుభవం నాకు మళ్లీ గుర్తొచ్చింది. ఇప్పుడు దీనిది తెలిసీ తెలియని వయసు గనక ఇంత అమాయకంగా ఈ విషయం నాకు చెప్పి ఏంటి అని అడుగుతోంది.

అంటే ఏంటో దానికీ తెలిసే వయసొచ్చాక ఏ పోకిరీ పిల్లాడయినా ''లేచిపోదాం వస్తావా?'' అని అడిగినా నాతో చెప్పడానికి బిడియపడుతుంది, సిగ్గుపడుతుంది.


నా చిన్నతనంలో నేను ఎదుర్కొన్న చైల్డ్ అబ్యూస్‌ని నా తల్లితో చెప్పి ఆమె రక్షణను పొందడానికి అప్పుడు తరాల అంతరం నాకు అడ్డొచ్చింది. అదే నన్ను పైకి చెప్పుకోలేని మానసిక వేదనకు గురిచేసింది. నా బిడ్డకు ఆ పరిస్థితి రాకూడదు.

అన్ని విషయాలూ ఇప్పటి నుంచే తనతో నేను ఓపెన్‌గా చెప్పాలి.

మంచి చెడుల విచక్షణా జ్ఞానం, తనను తాను ఎలాంటి పరిస్థితిలోనైనా రక్షించుకోగల ధైర్యం, నేర్పు తనకు నేనే నూరిపోయాలి. అలా జరగాలంటే నేను నా బిడ్డతో ఓ ఫ్రెండ్‌లా మూవ్ అవ్వాలి.

## త్రుటిలో తప్పిన ప్రమాదం

**సినిమా షూటింగ్స్ అన్నీ ఈజీగా ఉండవు. కొన్ని షాట్స్ చాలా కష్టతరంగా ఉంటాయి. సింగపూర్‌లో మొన్నామధ్య 'క్రిష్' చిత్రం షూటింగ్‌లో ఇలాంటి అనుభవమే ఎదురైంది హృతిక్ రోషన్‌కి. ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా ఓ బిల్డింగ్‌నించి దూకవలసి ఉండగా ప్రమాదవశాత్తూ కేబుల్ వైర్లు తగిలి అక్కడే పడిపోయాడట. పెద్ద ప్రమాదం జరుగుతుందని భావించిన యూనిట్ అంతా చిన్న దెబ్బలతో బయటపడడంతో ఊపిరి పీల్చుకుంది. మొత్తానికి ఈ క్రిష్ చిత్రం చర్చనీయాంశం అయిందన్నమాట.**



నా దగ్గర వాళ్లకు పూర్తి చనువును, స్వేచ్ఛను ఇవ్వాలి అనుకున్నాను నేను.

'ఐ లవ్ యూ' అన్న దాని సందేహానికి సమాధానం లాంటి కొన్ని జాగ్రత్తలు చెప్పి దాన్ని అప్రమత్తం చేయాలని నేను అనుకుంటూండగా ధ్రువ స్కూల్‌నుంచి వచ్చాడు.

వాడు ఆరోక్లాసు చదువుతున్నాడు.

వస్తూనే ఎందుకో చిరాకుగా కనిపించాడు. ''మమ్మీ! ఈరోజు స్కూల్‌నించి వచ్చేటప్పుడు బస్సెక్కి ఫ్రంట్ సీట్‌లో కూర్చుంటే 'అది లేడీస్ సీట్! లే లెమ్మ'ని కండక్టర్ నన్ను లేపేశాడు. లేడీస్‌కి ఎందుకు మమ్మీ బస్‌లో సీట్ రిజర్వేషన్. మగవాళ్ళు మాత్రం నిల్చోవాలి. ఆడవాళ్ళు కూర్చోవాలా?'' అని అడిగాడు. వాడి ఉక్రోషం నన్ను ఆశ్చర్యపరిచింది.

వాడి ఇప్పటి ఈ ప్రశ్నకు నేను సమాధానం చెప్పకపోతే ముందు ముందు ఆడవాళ్ల పట్ల వాడిలో చులకనభావం ఏర్పడే ప్రమాదం ఉంది అన్న ఆలోచన కూడా వచ్చి వాడితో ఇలా అన్నాను.

''చూడు ధ్రువా! ఆడవాళ్లలో గర్భవతులుంటారు. చంటిపిల్ల తల్లులుంటారు. మరేవేవో ఇబ్బందులున్నవాళ్ళు ఉంటారు. వాళ్ళు ఎక్కువసేపు నిల్చుని ఉండలేరు. అందుకని వాళ్లకోసం బస్సుల్లో ఓ రెండు, మూడు వరసలు కేటాయించబడ్డాయి. అలా రిజర్వ్ చేయకపోతే బస్సు మొత్తం సీట్లు మగవాళ్ళే ఆక్రమించుకుంటారు తప్ప ఆడవాళ్లకు కూర్చోమని సీటు ఇవ్వరు కదా. అలాగే ఓ మూడుకాళ్ల ముసలితాత తన పక్కన నిల్చుని ఉంటే అతనికి సీటు ఇవ్వకుండా



నిలుచోగలిగిన స్త్రీ సైతం అలాగే కూర్చుని ఉండిపోదు అన్న విషయాన్ని కూడా నువ్వు గ్రహించాలి. మరో విషయం బస్సుల్లో స్త్రీలకే కాదు వికలాంగులకూ సీట్ల రిజర్వేషన్ ఉంటుంది'' అనగానే వాడు మళ్ళీ మాట్లాడలేదు. రిపెంట్ అవుతున్నట్లు ముఖంలో ఆలోచనలు కనిపించాయి.

వాడు ఆరోజు అడిగిన ఆ ప్రశ్న నాకూ కర్తవ్యబోధ చేసినట్లయింది.

స్త్రీని గౌరవించడం వీడికి ఇప్పటినుంచే నేర్పకపోతే ఆడవాళ్లంటే నిర్లక్ష్యభావం వీడి మనసులో మొలకెత్తి అది రానురాను వేళ్ళూనుకుని పోతుంది. వయసొచ్చాక వీడికి స్త్రీ శరీరం తప్ప, ఆమె మనసు, మమత, ఆమె చేసే త్యాగాలు వీడి కంటికి కనిపించవు. కనుక ఓ మంచి మనిషిగా, ఓ మంచి పౌరుడిగా వీడిని తీర్చిదిద్దాల్సిన బాధ్యత నామీద ఉంది అనుకోగానే నేను అత్యవసరంగా చేయవలసిన పనులు ఎన్నో అలాగే ఉండిపోయినట్లు, నాలో చురుకుదనం అప్పటికప్పుడు ప్రవేశించింది.

నా పిల్లల పట్లే కాదు ఈ సమాజం పట్ల నా బాధ్యత చాలా ఉంది. మగవాని దృక్పథాన్ని మార్చడానికి ఎదిగే మనసుల్లో ఆరోగ్యవంతమైన ఆలోచనలకు అంకురార్పణ చేయడానికి నేనేదో చేయాలి. ఏం చేయాలి? ఎలా చేయాలి? నాలో తపన ప్రారంభమయింది.

అది అంతకంతకూ పెరిగి మనిషి మనసులోని చెడు ఆలోచనల నేపథ్యాన్ని, మూలాలను అన్వేషించడం మొదలుపెట్టింది.

పిల్లల్ని సక్రమంగా పెంచడంలో కుటుంబం బాధ్యత మొదటిదయితే వాళ్లు ఇంటి గడప దాటి బయట కాలుపెట్టిన తర్వాత వాళ్లకు మంచి మానసిక వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత ఈ వ్యవస్థకూ ఉంది.

ఎక్కడపడితే అక్కడ ఆ అసభ్యకర సినిమా పోస్టర్లు ఏంటి? అసహ్యకరమైన ఆ ఆ వ్యాపార ప్రకటనలేంటి?

నాలుగు గోడల మధ్య ధర్మబద్ధంగా, గుట్టుగా జరగాల్సిన శృంగారం ఇలా వీధుల పాలు కావడం ఏంటి?

వ్యాపార లాభాల కోసం స్త్రీ ప్రయివేట్ పార్ట్స్‌ని ప్రకటనల కోసం వాడుకోవడం ఏంటి?

నాడూ నేడూ ఎప్పుడూ ఇంతే! అప్పుడు స్త్రీని భోగవస్తువుగా భావించి అంగాంగవర్ణనలతో శృంగారకావ్యాలు రాయబడ్డాయి. ఇప్పుడు శృంగారం బూతై సినిమా తెరమీద దిగంబర నృత్యం చేస్తోంది.

నీతి నియమాలు, కట్టుబాట్లు చిటారుకొమ్మన మిఠాయి పొట్లాలైపోయాయి. స్వార్థాల గుడ్లగూబలు మనిషి మస్తిష్కంలో తలకిందులుగా వేళ్లాడుతూ రాబోయే సంక్షోభాన్ని ముందుగానే సూచిస్తున్నాయి.

ఇలాంటి విపత్కర పరిస్థితుల నుంచి నా పిల్లల్ని, ఈ యువతరాన్ని ఎలా కాపాడాలి? మానవతా విలువలు మనిషి మనసులో నుంచి తుడిచిపెట్టుకుని పోకుండా ఎలా దక్కించుకోవాలి?

స్త్రీని ఓ భోగవస్తువుగా, సెక్స్ సింబల్‌గా కాక సాటిమనిషిగా, మనసున్న మనిషిగా ఆమె విలువలను, గౌరవాన్ని కాపాడే రోజు అసలు ఎప్పుడైనా వస్తుందా?

ఆక్రోశిస్తోంది నా మనసు.

గుండెలవిసిపోయేలా ఏడుస్తోంది.

ఆ ఏడుపు నా ఒక్కదానిదే కాదు. ప్రతి స్త్రీది.

కాకుంటే నేను పైకి ఏడుస్తున్నాను. వాళ్ళు లోపల ఏడుస్తున్నారు. ఈ ఆవేదన మాత్రం అందరిదీ.

కాకుంటే ఒక చిన్ని ఆశ! కారుచీకట్లో దూరంగా ఓ కాంతికిరణం.

శోకం నుంచి శ్లోకం పుట్టినట్టు ఇంతమంది స్త్రీల ఆవేదన ఏకమై రేపు ఏదైనా అద్భుతం జరగకపోతుందా అని.

విలువలు విప్పుకున్న సామాజిక విలువలు మళ్ళీ వంటినిండా బట్టకట్టుకుని తమ గౌరవాన్ని కాపాడుకోకపోతాయా అని.

☆

## అభికి కితాబులు

**తారలు తమతో పాటూ నటించిన తోటితారల ప్రవర్తన గురించి, వారి టాలెంట్ గురించి కితాబులు ఇస్తూ ఉంటారు. 'అంతర్‌మహల్' బెంగాలీ చిత్రంలో నటించిన సోహా అలీఖాన్ తనకి అభిషేక్ బచ్చన్ మంచి ఫ్రెండ్ అంటోంది. 'ఛార్మింగ్, టాలెంట్, స్టయిల్ ఉన్న నటుడు అభి. ఆయనతో కలిసి నటించడం మంచి ఎక్స్‌పీరియన్స్. కొత్త నటినైనా కొన్ని విషయాల్లో ఆయన సలహా నాకు బాగా ఉపయోగపడింది' అంటోంది సోహా.**